ఎస్సీ, ఎస్టీలపై దాడులు చేస్తే కఠిన చర్యలు

జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

భూపాలపల్లి రూరల్, జనవరి 19: ఎస్సీ, ఎస్టీలపై దాడులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీపై సమావేశం నిర్వహించారు. వివిధ మండలాల్లోని భూ వివాదాల కేసులు, దళితులపై జరుగుతున్న దాడులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పురోగతిపై అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులపై ఎవరైనా దాడులకు పాల్పడితే అట్రాసిటీ కేసు నమోదు చేస్తామన్నారు. కలిసి మెలిసి జీవించాలని సూచించారు. అడిషనల్ ఎస్పీ నరేశ్‌కుమార్, సీపీవో సామ్యూల్, ఎస్సీ అభివృద్ధి జిల్లా అధికారి సు నీత, డీపీవో ఆశాలత, డీఎస్పీలు రాములు, రామ్మోహన్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వర్లు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

మాట్లాడుతున్న ఎంవీఐ శ్రీనువాస్

ఏటూరునాగారం/ ములుగు రూరల్ జనవరి 19 : రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని ములుగు ఆర్టీవో శ్రీనివాస్, ఏటూరునాగారం, ములుగు ఎస్సైలు కృష్ణప్రసాద్, వెంకటేశ్వర్ కోరారు. శుక్రవారం వారు ఏటూరునాగారం జడ్పీ పాఠశాల, ములుగు మండలంలోని జాకారం సోషల్ వెల్ఫేర్ బాలుర కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో వారు మాట్లాడుతూ వచ్చే నెల 14 వరకు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రత నియమాలు పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా చూడాలని యువతను కోరారు. హెల్మెట్ తప్పకుండా ధరించాలని సూచించారు. ప్రిన్సిపాల్ యాదగిరి, యువకులు, ఆర్టీవో కార్యాలయ సిబ్బంది, అజయ్‌కుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో ముగ్గురి అరెస్ట్

కాటారం, జనవరి 19 : మండలంలోని జాదరావుపేట జీపీ పరిధిలోని రఘుపల్లి గ్రామానికి చెందిన వెన్నపురెడ్డి దామోదర్‌రెడ్డి, వేమునూరి వెంకన్న, అరుణ్‌కుమార్‌ను ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం కేసులో శుక్రవారం అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ గడ్డం రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 12న గ్రామానికి చెందిన గోమాస పోషమల్లుతో డబ్బులకు సంబంధించిన విషయంలో ముగ్గురు గొడవపడ్డారు. అతడిపై దాడి చేసి గొడ్డలితో గాయపరిచారు. ఈ ఘటనపై పోషమల్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చినట్లు డీఎస్పీ వెల్లడించారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **HANAMKONDA Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **AZMEERA VIJAYA, W/o. KRISHNA VEERAM NAYAK,** Resident of H.No. 2-210, Ramannagudem, regonda, WGL. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 05 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

AC Sheets Roof House with Open place bearing House No. 5-73, situated at Ramannagudem Village, Regonda Mandal, Dist. Jayashankar Bhupalpally, within the Grampanchayath Board Ramannagudem, and within the Registration Dist. Warangal and Jurisdiction Sub-Registrar Mulugu, The total area of the House and Open place measuring to 242.00 Sq.Yards., (or) 202.33 Sq.Mtrs., including AC sheets plinth area 756.00 sq.feets. Boundaries: East: Open place of Munigala Mugaiah, West: R&B to Mahadevpur, North: House and Open place of Chuttakula Samabaiah, South: House and Open place of Poludasari Mallesham.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal.Cell: 9849365117

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **PARKAL Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **CHANDA KUMARA SWAMY, S/o. AGAIAH,** Resident of H.No. 3-108/1, Vill. Mallampally, Mdl. Mallampally, by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 07 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

Schedule-1: The A.C. Sheet roof House with Open place property bearing G.P. House No. 4-60/A (Part) (Old), 4-60/A/2 (New) admeasuring 825.00 Sq.Yards or 689.78 Sq.Mtrs., including Plinth area: 100.00 Sq.feets, Situated at Mallampally (Village & G.P), Mulugu (M), Warangal District., and within the Registration District Warangal, and jurisdiction of Sub-Registrar Office, Warangal (Rural). Boundaries: East: Land of M.Ravi, West: Land of S.Sambaiah, M.Raju & T.Ravi, North: H.No. 4-60/A/1 of Ch.Ramu Sold to vendee, South: 30'-0' Ramachandrapuram Road,

Schedule-2: The A.C. Sheet roof House with Open place property bearing G.P. House No. 4-60/A (Part) (Old), 4-60/A/1 (New) admeasuring 825.00 Sq.Yards or 689.78 Sq.Mtrs., including Plinth area: 100.00 Sq.feets, Situated at Mallampally (Village & G.P), Mulugu (M), Warangal District., and within the Registration District Warangal, and jurisdiction of Sub-Registrar Office, Warangal (Rural). Boundaries: East: Land of M.Ravi, West: Land of M.Raju, T.Manohar Swamy, S.Sadanandam & K.Venkataiah, North: Land of Ch.Ravinder Reddy, South: H.No. 4-60/A/2 of P.Ramesh Sold to vendee.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal.Cell: 9849365117

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **HANAMKONDA Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **ENJAPALLI SUJATHA, W/o. ENJAPALLI SRINIVAS,** Resident of Gandhi Nagar, Ghanpur, Mulugu, Bhupalpally by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 05 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

జిల్లా రిజిస్ట్రారు కార్యాలయం వరంగల్, సబ్-రిజిస్ట్రారు కార్యాలయము ములుగు, జిల్లా ప్రజా పరిషత్ వరంగల్, మండల ప్రజా పరిషత్ మరియు మండలము ఘణపురం(ము), రెవెన్యూ గ్రామము మైలారం, గ్రామ పంచాయితీ/ మరియు గ్రామము గాంధీనగర్ లోని ఇంటి నెం: 3-55/1 నెంబరు గల ఇంటికి సంబంధించిన స్థల విస్తీర్ణము: 381.15 చ.గజములు దీనికి సరియగు 318.67 చ.మీటర్లు ఇందులో రేకుల ఇల్లు కట్టుబడి విస్తీర్ణము: 447 చ.ఫీట్లు గల ఆస్తికి హద్దులు: పడమర: కర్ణకంటి వెంకట్ గారి స్థలం, తూర్పు: E.సంపత్ గారి ప్లాటు, ఉత్తరం: B.ఆణసూర్య గారి స్థలం, దక్షిణం: P.W.D. రోడ్డు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపట్టాలి

- జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగొద్దు
- తాగునీరు, మరుగుదొడ్డు అందుబాటులో ఉంచాలి
- ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

సెంట్రల్ టెక్స్ టైల్ మంత్రిత్వ శాఖ డైరెక్టర్‌తో మ్యూజియంను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

తాడ్వాయి, జనవరి 19 : పారిశుధ్య పనులు ముమ్మరం చేసి మేడారం పరిసరాలు శుభ్రంగా ఉంచాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి పంచాయతీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె మేడారం పరిసరాల్లో కలియదిరిగారు. మొదటగా జంపన్నవాగు వద్ద అభివృద్ధి పనులు, స్నానఘట్టాలను పరిశీలించారు. భక్తుల రద్దీ పెరుగుతున్నందున పారిశుధ్యం పేరుకుపోతుందని, వెంటనే తొలగించేలా చర్యలు చేపట్టాలని డీపీవో వెంకయ్యను ఆదేశించారు. భక్తులకు నిరంతరం తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.

మీడియా పాయింట్ పరిశీలన ..

టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మీడియా పాయింట్‌ను కలెక్టర్ పరిశీలించారు. జాతర కీర్తి ప్రతిష్టలను దేశ నలుమూలల తెలియజేయడంలో మీడియా కీలకపాత్ర పోషిస్తుందని, కవరేజ్‌కు వచ్చే జర్నలిస్టులకు ఎప్పటికప్పుడు వార్తలు పంపేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలను మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. భవనంలో మరమ్మతు పనులు వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

ట్రైబల్ ఆర్ట్, హ్యాండ్లూమ్ హ్యాండీక్రాఫ్ట్ సమ్మేళనం..

జాతరలో ఆదివాసీ, అమ్మవార్ల చరిత్ర దేశ నలుమూలల తెలిసేలా ట్రైబల్ ఆర్ట్, హ్యాండీక్రాఫ్ట్, హ్యాండ్లూమ్ సమ్మేళనం ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శనివారం కేంద్ర పర్యాటక, సాంస్కృతిక అభివృద్ధి శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ఆదేశాల మేరకు టెక్స్‌టైల్ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ అరున్‌కుమార్ కలెక్టర్‌తో కలిసి జాతర పరిసరాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20మంది ట్రైబల్ కళాకారులతో జాతరలో సమ్మేళనాన్ని ఏర్పాటు చేసి ట్రైబల్ ఆర్ట్, హ్యాండ్లూమ్ హ్యాండీక్రాఫ్ట్ అమ్మకానికి పెడతామని తెలిపారు. సెంట్రల్ టెక్స్‌టైల్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో థీమ్ ఫెవిలియం ఏర్పాటు చేసి దేశవ్యాప్తంగా ఉన్న గిరిజన సంప్రదాయ సంస్కృతుల కళాఖండాలను ప్రదర్శించనున్నట్లు చెప్పారు. అనంతరం డైరెక్టర్ అరుణ్‌కుమార్ వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారివెంట ఆర్డీ సత్యపాల్‌రెడ్డి, దేవాదాయ శాఖ కార్యనిర్వాహక అధికారి రాజేంద్రం, ఏపీవో వసంతరావు, డీపీవో వెంకయ్య, ఎస్‌వో రాజ్‌కుమార్ ఉన్నారు.

అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి..

ములుగురూరల్, జనవరి19 : ములుగు నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశలో ఐటీడీఏ పీవో అంకిత్, అదనపు కలెక్టర్లు శ్రీజ, వేణుగోపాల్‌తో కలిసి జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరంగల్ ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ నేడు హనుమకొండ ఐడీవోసీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, సీపీ, ఎస్పీలతో సమీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పనులు, అవసరమైన ఇతర ప్రతిపాదిత పనుల ప్రణాళికలు సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. నీటి పారుదల శాఖ, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, రోడ్లు, భవనాల శాఖ, జీహెచ్‌ఎంసీ, జాతీయ రహదారులు, ఐటీడీఏ, గృహ నిర్మాణ శాఖ, పోలీస్‌శాఖ, అటవీ శాఖ, ఎండోమెంట్ శాఖ అధికారులు, మేడారం జాతరలో వివిధ శాఖల ద్వారా పనులు చేస్తున్న అధికారులు నివేదికలతో రావాలన్నారు. ఈ సమీక్షలో ఆర్డీవో కే సత్యపాల్‌రెడ్డి, జడ్పీ సీఈవో ప్రసూనారాణి, డీఆర్‌డీఏ పీడీ నాగపద్మజ, డీపీవో వెంకయ్య, డీఎంహెచ్‌వో అల్లం అప్పయ్య, పీఆర్ ఈఈ అజయ్‌కుమార్, ఆర్‌అండ్‌బీ ఈఈ వెంకటేశ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులా రవి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలను ఏటూరునాగారం తరలించాలి

ఏటూరునాగారం, జనవరి 19 : మల్లంపల్లిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను మంగపేట, ఏటూరునాగారం మండలాలకు తరలించాలని నేతకాని హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దీగొండ కాంతారావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం లక్ష్మీకాంత్, జిల్లా అధ్యక్షుడు జాడి రాంబాబు కోరారు. శుక్రవారం వారు మాట్లాడుతూ మంగపేట మండలకేంద్రంలో పాఠశాల నిర్వహించినప్పుడు పిల్లలకు సౌకర్యంగా ఉండేదన్నారు. ఇక్కడి నుంచి మల్లంపల్లికి తరలించిన తర్వాత సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు అనారోగ్యానికి గురైన హాస్టల్‌లో ఉండడంలేదని తెలిపారు. వెంటనే ఈ పాఠశాలను ఏటూరునాగారం లేదా మంగపేటకు తరలించాలని వారుకోరారు. సమావేశంలో సంఘం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు నర్సింహారావు, జాడి వెంకట్, కొండగొర్ల రాజేశ్, రాంబాబు, కుమ్మరి రాంబాబు, కొండగొర్ల శ్రీనివాస్, నర్సింహారావు, నాగరాజు పాల్గొన్నారు.

20, 21న ప్రత్యేక ఓటర్ల నమోదు ప్రక్రియ

భూపాలపల్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో రమాదేవి

భూపాలపల్లి రూరల్/కాటారం, జనవరి 19 : కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశాల మేరకు భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో జనవరి 20, 21న ప్రత్యేక ప్రచార దినాలను నిర్వహించనున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో రమాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్‌వైజర్లు వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉండి ఓటరు నమోదు, దిద్దుబాటు, తొలగింపు రిజిస్టర్లను నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నమోదు చేసి నివేదికలను పంపించాలని ఆదేశించారు. కాటారం మండలంలో శని, ఆదివారాల్లో నూతన ఓటర్ల నమోదుతో పాటు మార్పుల కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ నాగరాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో బీఎల్‌వోలు అందుబాటులో ఉంటారని, 18 ఏళ్లు నిండిన వారు ఓటరు నమోదు చేసుకోవాలని కోరారు.

ఓటరు నమోదుకు స్పెషల్ క్యాంపెయిన్

ఏటూరునాగారం/ వాజేడు/ వెంకటాపురం (నూగూరు) : జనవరి 19 : నేడు, రేపు ఓటరు నమోదు స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు ఏటూరుగారం, వాజేడు, వెంకటాపురం (నూగూరు) తహసీల్దార్లు ఖాజా మొయినుద్దీన్, శ్రీరాముల శ్రీనివాస్, సర్వర్ తెలిపారు. 2024 జనవరి 1 నాటికి 18 ఏండ్లు నిండిన వారు ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని కోరారు. 18 ఏండ్లు నిండిన వారు ఫారం 6, సవరణలకు ఫారం 8 ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు ఫారాలను బీఎల్‌వోలకు అందజేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బీఎల్‌వోలు ఈ రెండు రోజులు అందుబాటులో ఉంటారని యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కోరారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- డ్రగ్స్‌ను అరికట్టాలి
- ఎస్పీ కిరణ్ ఖరే

మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖరే

గణపురం, జనవరి 19 : విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యాంటీ నార్కోటిక్ డ్రగ్స్ అంశంపై మెడికల్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్పీ కిరణ్ ఖరే హాజరై మాట్లాడారు. డ్రగ్స్ వినియోగం ప్రాణాంతకమని, మాదక ద్రవ్యాలు దేశ శక్తి, యువతను నిర్వీర్యం చేస్తుందన్నారు. మత్తు పదార్థాలు సమాజ మనుగడ, యువత జీవితానికి వినాశకరమన్నారు. డ్రగ్స్‌ను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత ముందుకు రావాలని కోరారు. యువత చక్కగా చదువుకొని ఉన్నత స్థానంలో నిలవాలన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లాలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. మెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ చైర్మన్‌గా ఏడుగురు సభ్యులతో యాంటీ డ్రగ్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజుదేవ్ డే, డీఎస్పీ రాములు, వైస్ ప్రిన్సిపాల్ రాజేశం, డాక్టర్ చందన, సీఐ వేణు చందర్, ఎస్సై సాంబమూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న బలరామకృష్ణ

మానవ అక్రమ రవాణాను నివారించాలి

భూపాలపల్లి సీడీపీవో అవంతి

కృష్ణకాలనీ, జనవరి 19 : మానవ అక్రమ రవాణాను నివారించాలని సీడీపీఓ అవంతి, ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ మేనేజర్ బలరామకృష్ణ అన్నారు. శుక్రవారం భూపాలపల్లిలోని ఐసీడీఎస్ భూపాలపల్లి ప్రాజెక్టు కార్యాలయంలో ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా నివారణపై జిల్లాలోని అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లకు లఘు చిత్రాల ద్వారా అవగాహన కల్పించి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా సీడీపీఓ అవంతి మాట్లాడుతూ ఉద్యోగం, సినిమా అవకాశాల పేరిట ఆడపిల్లలు, మహిళలను విదేశాలకు అమ్ముతున్నారన్నారు. అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని, ప్రతి గ్రామంలో కమ్యూనిటీ విజిటెంట్ గ్రూప్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఆపద సమయంలో టోల్ ఫ్రీ నెంబర్ 1930 నంబర్‌లో సంప్రదించాలన్నారు. శిక్షణ పొందిన వారు గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు, ప్రజ్వల కోఆర్డినేటర్ శ్రావ్య, అసిస్టెంట్ కో ఆర్డినేటర్స్ అంబర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

వేటగాళ్లపై చర్యలు తీసుకోవాలి

డీఎఫ్‌వో రాహుల్ కిషన్‌జాదవ్

మాట్లాడుతున్న డీఎఫ్‌వో రాహుల్ కిషన్‌జాదవ్

ములుగురూరల్, జనవరి19 : వన్య ప్రాణులను వేటాడే వారిపై చర్యలు తీసుకోవాలని ములుగు డీఎఫ్‌వో రాహుల్‌కిషన్‌జాదవ్ ఫారెస్ట్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అటవీ క్షేత్రాధికారి కార్యాలయంలో ములుగు, భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్ జిల్లాల ఫారెస్టు సిబ్బందికి 'వన్యప్రాణుల రక్షణ, వేటాడితే చేపట్టాల్సిన చర్యలు'పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని వైల్డ్ లైఫ్ కన్సర్వేటర్ ట్రస్ట్(డబ్ల్యూటీ) ముంబాయి వారి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. మొదటి రోజు డీఎఫ్‌వో పాల్గొని మాట్లాడారు. తమ పరిధిలో ఉన్న గ్రామాలు, అటవీ ప్రాంతాల్లో వేటగాళ్ల కదలికలను పసిగడుతూ ముందుకు సాగాలన్నారు. ఉచ్చులు, కరెంట్ తీగలను అమర్చే వారిని గుర్తించి వన్య ప్రాణి చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి జంతువుల వేట నియంత్రించాలని సూచించారు. అనంతరం వేటగాళ్లపై ఏ విధమైన కేసులు నమోదు చేయాలి, సంబంధిత నేరంపై చార్జ్ షీట్ పిల్లింగ్ ఏవిధంగా కోర్టులో చేయాలి, ఏ సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేయాలో ఆయన ఫారెస్టు సిబ్బందికి వివరించారు. అనంతరం డబ్ల్యూసీటీ సీనియర్ ట్రైనర్స్ సంయుక్త, సంజయ్ ఠాకూర్ ఫారెస్టు సిబ్బందికి అడవుల రక్షణ, వన్యప్రాణులను కాపాడేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ములుగు ఎఫ్ ఆర్వో శంకర్, అధికారులు పాల్గొన్నారు.

టెక్నికల్ ఏడీ శ్రీధర్‌పై కేసు

భూపాలపల్లి రూరల్, జనవరి 19: జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్‌భాస్కర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు టెక్నికల్ ఏడీ శ్రీధర్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ రాంనర్సింహారెడ్డి శుక్రవారం తెలిపారు. కలెక్టరేట్‌లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో టెక్నికల్ ఏడీగా విధులు నిర్వర్తిస్తున్న మా దాపు శ్రీధర్ విధులు గైర్హాజరైనా రిజిస్టర్‌లో సంతకాలు చేస్తున్నారన్నారు. జనవరి 17,18న గైర్హాజరైన శ్రీధర్‌కు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్‌భాస్కర్ రెండు రోజులు ఆబ్సెంట్ వేశాడు. దీంతో విచక్షణ కోల్పోయిన ఏడీ శ్రీధర్ శుక్రవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్‌భాస్కర్‌ను చెంపపై కొట్టారని, విధులకు ఆటంకం కలిగిస్తూ బెదిరించినట్లు విజయ్‌భాస్కర్ ఫిర్యాదుతో శ్రీధర్‌పై కేసు నమోదు చేసి, విచారణ చేపట్టినట్లు సీఐ తెలిపారు.

సీహెచ్‌సీ తనిఖీ..

చిట్యాల, జనవరి 19 : కాయకల్ప బృందం శనివారం మండల కేంద్రంలోని సీహెచ్‌సీని తనిఖీ చేసింది. దవాఖానలోని వార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. దవాఖాన నిర్వహణ, పరిసరాలు, వైద్యం అందుతున్న తీరుపై ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామని కాయకల్ప బృందం సభ్యులు తెలిపారు. డాక్టర్లు అఖిల, శ్రీకాంత్, జిల్లా క్వాలిటీ మేనేజర్ భానుప్రకాశ్, స్టాఫ్‌నర్స్‌లు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న కాయకల్ప బృందం

సుస్థిర జీవన విధానం అలవర్చుకోవాలి

ములుగురూరల్, జనవరి19 : విద్యార్థి దశలోనే సుస్థిర జీవన విధానం అలవర్చుకోవాలని నేషనల్ గ్రీన్ కార్స్(ఎన్‌జీసీ) రాష్ట్ర ప్రాజెక్టు అధికారి విద్యాసాగర్ అన్నారు. మండలంలోని బండారుపల్లి ప్రభుత్వ పాఠశాలలో 'సుస్థిర జీవన విధానం' అనే అంశంపై జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ దైనందిన జీవితంలో మనం చేస్తున్న పొరపాట్లు, అలవాట్లతో ప్రకృతి దెబ్బతింటున్నదని, కాలుష్యం పెరుగుతుందని తెలిపారు. వీటిపై అవగాహన పెంచుకుంటే గాలి, నీరు, నేల కలుషితం కాకుండా చూడవచ్చన్నారు. చెత్త నిర్వహణ, కంపోస్టు ఎరువుల తయారీ, ప్రకృతి కాలుష్య విధానాన్ని చిన్న చిన్న ప్రయోగాలతో విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, సెక్టోరియల్ అధికారి, క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్‌రెడ్డి, డీసీఈబీ సెక్రటరీ విజయమ్మ, హెచ్‌ఎం శోభ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఏటూరునాగారం, జనవరి 19 : గిరిజన గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎట్టి ప్రకాశ్ కోరారు. తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఖాజా మొయినుద్దీన్‌ను ఆయన కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం మండలంలో నెలకొన్న సమస్యలను వివరించారు. ఏజెన్సీ గ్రామాల్లో పెసా చట్టం అమలు చేసేలా పనిచేయాలన్నారు.

వెంకటరమణారెడ్డిపై అక్రమ కేసులు పెట్టడం అన్యాయం

- తిరుపతికి పాదయాత్ర
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

మాట్లాడుతున్న గండ్ర జ్యోతి

భూపాలపల్లి రూరల్, జనవరి 19 : మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిపై అక్రమ కేసులు పెట్టడం అన్యాయమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. శుక్రవారం భూపాలపల్లిలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో గండ్ర జ్యోతి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విలేకరులతో ఆమె మాట్లాడుతూ చెరువు శిఖంలో దేవాలయం నిర్మించారని కేసులు పెట్టడం సరికాదన్నారు. దీనిపై రాజకీయం చేయొద్దని కోరారు. శనివారం ఇక్కడి నుంచి తిరుపతికి పాదయాత్రగా బయలుదేరి వెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారికి గండ్ర వెంకటరమణారెడ్డి భోజన సదుపాయాన్ని కల్పిస్తున్నారని పేర్కొన్నారు.

నేడు మంత్రులతో రివ్యూ సమావేశం

భూపాలపల్లి రూరల్, జనవరి 19 : హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, కొండా సురేఖతో శనివారం రివ్యూ సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ భవేశ్‌మిశ్రా శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. అధికారులు డిపార్ట్‌మెంట్ల వారీగా సమాచారాన్ని రూపొందించి మంత్రులకు అందజేయాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ములుగురూరల్, జనవరి19 : మేడారం జాతర మరమ్మతు పనుల నిమిత్తం నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయ